ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.01.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. గణతంత్ర దినోత్సవ ముగింపు వేడుకల్లో భాగంగా , ఈరోజు న్యూఢిల్లీ లోని విజయ్ చౌక్ వద్ద బీటింగ్ రిట్రీట్ వేడుక జరుగుతుంది.

2. దేశ సంప్రదాయ క్రీడలను , సుస్థిరతను ప్రోత్సహించేందుకు , 38వ జాతీయ క్రీడలను హరిత క్రీడల ఇతివృత్తంతో నిర్వహిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు.

3. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చేపట్టిన 100వ ప్రయోగం విజయవంతమైంది.

4. గుజరాత్, రాజ్ కోట్ లో నిన్న రాత్రి జరిగిన మూడో టి 20 క్రికెట్ మ్యాచ్ లో ఇంగ్లాండ్, 26 పరుగుల తేడాతో భారత్ పై విజయం సాధించింది.

**BEATING RETREAT**

గణతంత్ర దినోత్సవ ముగింపు వేడుకల్లో భాగంగా, ఈరోజు న్యూఢిల్లీలోని విజయ్ చౌక్ లో బీటింగ్ రిట్రీట్ వేడుక నిర్వహిస్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఇతర కేంద్ర మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. భారత సైన్యం , నావికా, వైమానిక దళాలు , కేంద్ర సాయుధ పోలీస్ దళాలు ప్రదర్శించే ఫుట్ ట్యాపింగ్ సంగీతంతో పాటు , దాదాపు 30 రకాల సైనిక విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా.... బీటింగ్ రిట్రీట్ వేడుకలో భాగంగా ఢిల్లీ పోలీసులు విస్తృతమైన ట్రాఫిక్ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా విజయ్ చౌక్ ఈ మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 9:30 వరకు మూసి ఉంటుందని ట్రాఫిక్ అడ్వైజరీ తెలిపింది. కర్తవ్య పథ్ మార్గంలో విజయ్ చౌక్ నుండి C- hexagon ల మధ్య కూడా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని అడ్వైజరి తెలియజేసింది.

NSD

**FUR. REV. PM - NATIONAL GAMES INAUGURATION**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్ లో 38వ జాతీయ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, భారత ఒలింపిక్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులు తమ ఐక్యతను , క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ క్రీడాకారుల కవాతులో పాల్గొన్నారు. అనంతరం , దేశంలోని 13 జిల్లాల్లో నాలుగు వేల కిలో మీటర్లు ప్రయాణించిన జాతీయ క్రీడల జ్యోతి 'తేజస్విని' ని ఒలింపిక్ క్రీడాకారుడు లక్ష్యసేన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ.... జాతీయ క్రీడలను దేవభూమి , ఉత్తరాఖండ్ లో నిర్వహిస్తునందుకు గర్వంగా ఉందన్నా రు. రాష్ట్రానికి ఇదొక చారిత్రాత్మకమైన, దివ్యమైన

క్షణమని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. మన దేశం క్రీడలను దేశాభివృద్ధిలో అంతర్భాగంగా చూస్తోందని పేర్కొంటూ , క్రీడల ప్రాముఖ్యతను ప్రధానమంత్రి వివరించారు. దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగడానికి క్రమంగా ముందుకు సాగుతోందని, గత దశాబ్ద కాలంలో బడ్జెట్ లో క్రీడలకు మూడు రెట్లు పెం చామని, ఖేలో ఇండియా వంటి కార్యక్రమాలలో ఆధునిక సౌకర్యాల కల్పన సాధ్యమవుతుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఫిట్ ఇండియా ఉద్యమాన్ని ప్రస్తావిస్తూ , యువత ఆరోగ్యకరమైన, చురుకైన జీవనశైలిని అలవరుచుకోవాలని నరేంద్రమోదీ కోరారు. అంతర్జాతీయ క్రీడల్లో దేశ స్థాయిని పెంచడానికి త మ నిబద్ధతను ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు.

NSD

**MAHAKUMBH - AMRIT SNAN**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఈరోజు మౌని అమావాస్య సందర్భంగా రెండవ మహాకుంభ అమృత్ స్నానాలు ప్రారంభమయ్యాయి. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన మౌని అమావాస్యను భక్తులు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. మహాకుంభమేళా ఈనెల 13న ప్రారంభం కాగా , 14వ తేదీన మకర సంక్రాంతి రోజున మొదటి అమృత స్నానాలు జరిగాయి. 13 అఖాడాలకు వేర్వేరు సమయాన్ని కేటాయించగా , మహా నిర్వాణి పంచాయతీ అఖాడా, శంభు పంచాయతీ అటల్ అఖాడా ఈ ఉదయం త్రివేణి సంగమంలో ముందుగా పవిత్ర స్నానాలు ఆచరించారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏడంచల భద్రతను ఏర్పాటు చేసి, మహాకుంభ్ ప్రాంతాన్ని వాహన రహిత - వీఐపి రహిత జోన్ గా ప్రకటించింది.

NSD

**ALL PARTY MEETING**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముందు ప్రభుత్వం రేపు అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తుంది. ఎల్లుండి నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 బడ్జెట్‌ను ఫిబ్రవరి 1వ తేదిన అంటే శనివారం పార్లమెంటులో ప్రవేశ పెడతారు.

NSD

## ISRO - LAUNCH

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి చేపట్టిన 100వ ప్రయోగం విజయవంతమైంది. ఈ ఉదయం 6:23 గంటలకు , GSLV F-15 రాకెట్ సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి NVS-02 నావిగేషన్ ఉపగ్రహాన్ని మోసుకెళ్లింది. రాకెట్ ఈ ఉపగ్రహాన్ని జియోసింక్రోనస్ ట్రాన్స్ ఫర్ ఆర్బిట్ లోకి ప్రవేశపెడుతుంది. NVS-02 ఉపగ్రహం రెండవ తరం నావిగేషన్ విత్ ఇండియన్ కాన్స్టెలేషన్ సిస్టమ్‌లో భాగం, ఇది భారతదేశం స్వతంత్ర ప్రాంతీయ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్, దేశంలోని వినియోగదారులకు అలాగే 1 ,500 కిలో మీటర్ల ప్రాంతంలోని వినియోగదారులకు ఖచ్చితమైన స్థానం, వేగం, సమయ సేవలను అందిస్తుంది.

NSD

**SIKKIM - ORGANIC FISHING**

సిక్కిం లోని సోరెంగ్ జిల్లా సేంద్రీయ చేపల ఉత్పత్తిని ప్రారంభించి , దేశంలోనే మొట్టమొదటి ఆర్గానిక్ ఫిషరీస్ క్లస్టర్ గా అవతరించింది. కేంద్ర పశుసంవర్ధక , మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ఇటీవలే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం పర్యావరణహితమైన , ఆరోగ్యకర చేపల ఉత్పత్తిపై దృష్టి పెడుతూ , హానికర రసాయనాలు, యాంటీబయాటిక్స్, పురుగు మందుల వాడకాన్ని నివారిస్తుంది. సోరెంగ్

జిల్లా కలెక్టర్ ధీరజ్ సుబేది ఆకాశవాణి మాట్లాడుతూ.... మొదట ప్రయోగాత్మకంగా జిల్లాలోని ఒక గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం రైతుల ఆదాయాన్ని పెంచడంతోపాటు , రసాయనాలు, క్రిమిసంహారకాలు లేని సేంద్రీయ చేపలను ఉత్పత్తి చేయడంలో తోడ్పడుతుందని కలెక్టర్ అన్నారు.

NSD

**CRICKET IND Vs ENG**

గుజరాత్ రాజ్కోట్ లోని నిరంజన్ స్టేడియంలో నిన్న జరిగిన మూడవ టి 20 అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ లో ఇంగ్లాండ్ , భారత్ పై 26 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 172 పరుగులను ఛేదించే క్రమంలో బరిలోకి దిగిన భారత్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేసింది. మొదట ఇంగ్లాండ్ 9 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేసింది. అంతకుముందు , భారత్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. సూర్య కుమార్ యాదవ్ సారధ్యంలోని భారత జట్టు ఐదు మ్యాచ్ ల సిరీస్ లో 2-1 తో ఆధిక్యంలో ఉంది.

NSD

**EVE IMD WEATHER**

ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉప హిమాలయన్ పశ్చిమ బెంగాల్ , సిక్కిం రాష్ట్రాల్లో ఈరోజు రాత్రి , ఉదయం వేళల్లో దట్టమైన పొగ మంచు అలుముకుంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఉత్తరప్రదేశ్ , గంగా పరివాహక పశ్చిమబెంగాల్ , ఒడిశా తీర ప్రాంతం , బీహార్ లలో అక్కడక్కడ ఇవే పరిస్థితిలు నెలకొంటాయని ఆ శాఖ పేర్కొంది. అరుణాచల్ ప్రదేశ్ , అస్సాం, మేఘాలయాల్లో రెండు రోజుల పాటు ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న నాలుగు రోజులలో దేశంలోని వాయువ్య , మధ్య, తూర్పు ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు 2-4 డిగ్రీల మేర పెరుగుతాయని ఆ శాఖ తెలియజేసింది.

NSD

**REV. SARASWATI MAHOTSAV**

హర్యానా కురక్షేత్ర జిల్లాలో పేహోవా సరస్వతీ తీర్థ్ వద్ద ఈరోజు అంతర్జాతీయ సరస్వతీ మహోత్సవ్ ప్రారంభమవుతుంది. ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ ఈ ఉత్సవాన్ని ప్రారంభిస్తారు. ఈరోజు నుంచి వచ్చే నెల 2వ తేది వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, వచ్చే నెల 4వ తేది వరకు సరస్ మేళా ను నిర్వహించనున్నారు. ఏడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి.

NSD

**PRE-BUDGET EXPECTATION**

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యారు. దేశీయంగాను , అంతర్జాతీయంగాను ఎదురవుతున్న సవాళ్ళను ఎదుర్కొనే దిశగా కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా తన ఆర్థిక ప్రాధాన్యతలను వెలువరించే అవకాశం ఉంది. దేశంలో మౌలిక రంగాలను విస్తృత స్థాయిలో మెరుగుపరచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఈసారి అభివృద్ధి , ఉపాధి కల్పన, ఆర్థిక విచక్షణ వంటి అంశాలపై దృష్టి సారిస్తుందని ప్రజలు , నిపుణులు భావిస్తున్నారు.

**NSD**

**SHUKLA::ANJALI MP-I 29.01.2025**

**BEATING RETREAT**

As part of Republic Day Celebrations, Beating Retreat ceremony will be held at the Vijay Chowk in New Delhi today. President Droupadi Murmu, Vice-President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi, Defence Minister Rajnath Singh and other Union Ministers will be present on the occasion. More from our correspondent:

**[V/C - SUMIT]**

***This year in the Beating Retreat ceremony a total of 30 performances will captivate the spectators with foot-tapping***

***music of the bands from the Army, Navy, Air Force and Central Armed Police Forces. The ceremony will commence with the iconic 'Kadam Kadam Badhaye Ja' tune, followed by enthralling tunes such as Amar Bharati, Indradhanush, Jai Janam Bhumi, and Veer Siachen by the Pipes and Drums band. The CAPF bands will play 'Vijay Bharat', 'Rajasthan Troops', 'Aye Watan Tere Liye and 'Bharat ke Jawan'. The band of Indian Air Force will play Galaxy Rider', 'Stride', 'Rubaru' and 'Millennium Flight Fantasy' tunes. While the Indian Navy band will play 'Rashtriya Pratham', 'Nishak Nishpad', 'Aatmanirbhar Bharat', 'Spread the Light of Freedom', 'Rhythm of the Reef' and 'Jai Bharati'. It will be followed by Indian Army band which will play 'Veer Sapoot', 'Tagat Watan', 'Mera Yuva Bharat', 'Dhruv' and 'Faulad Ka Jigar'. The event will come to a close with the ever-popular tune of 'Sare Jahan se Acha' to be played by the Buglers. SUMIT SAHA, AKASHVANI NEWS, DELHI.***

**<><><>SUMIT/0356**

**SHUKLA MP-I 29.01.2025**

**PM - NATIONAL GAMES**

Prime Minister Narendra Modi inaugurated the 38th National Games in Dehradun, the capital of Uttarakhand, yesterday evening. Athletes from across the country participated in the vibrant Athletes Parade, showcasing unity and sportsmanship. The highlight of the event was the handing over of the National Games torch, Tejaswini, which completed an inspiring 4,000-kilometer journey across 13 districts. The torch was presented to Prime Minister Modi by Olympian Lakshya Sen.

In his address, the Prime Minister expressed pride in hosting the National Games in Devbhoomi Uttarakhand, calling it a historic and divine moment for the state. He emphasized that these National Games are being organized as Green Games, promoting sustainability while also celebrating India's traditional sports.

Highlighting the importance of sports in India's growth story, the Prime Minister said, "India sees sports as an integral part of its development journey. The country is moving steadily towards becoming the third-largest economic power." He further noted that the budget for sports has tripled in the past decade, enabling the creation of modern facilities under initiatives like Khelo India.

Referring to the Fit India Movement, PM Modi urged the youth to embrace a healthy and active lifestyle. He encouraged the athletes present at the event and reaffirmed his commitment to elevating India's stature in the global sports arena.

**CB/SAKSHI SINGH/DEHRADUN/MAIL/0411**

**SHUKLA MP-I 29.01.2025**

**ISRO - LAUNCH**

The Indian Space Research Organisation, ISRO is preparing for its landmark 100th launch from Sriharikota in Andhra Pradesh. At 6:23 hrs today, the GSLV F-15 rocket will lift off from Satish Dhawan Space Centre, carrying the NVS-02 navigation satellite into the Geosynchronous Transfer Orbit. A report:

**V/C - SRI SAI**

***"The NVS-02 satellite is part of second-generation Navigation with Indian Constellation (NavIC) system, which is India's independent regional navigation satellite system designed to provide accurate Position, Velocity and Timing (PVT) service to users in India as well as to region extending about 1500 km beyond Indian land mass. GSLV-F15 is the 8th operational flight of GSLV with an indigenous Cryogenic stage and 100th Launch from India's Spaceport Sriharikota. Speaking to Akashvani News, Dr V Narayanan Chairman ISRO, said (voice bite). Earlier yesterday, the ISRO Chairman visited the Tirumala Temple to pray for the success of the Mission. Sri Sai for Akashvani News Vijayawada"***

CB/SRI SAI/VIJAYAWADA/MAIL/0421

**SHUKLA::ANJALI MP-I 29.01.2025**

**MAHAKUMBH - AMRIT SNAN**

The second Amrit Sanan of Mahakumbh is underway on the occasion of Mauni Amavasya in Prayagraj, Uttar Pradesh. Mauni Amavasya holds significant religious importance, and the Amrit Snan on this day is considered highly auspicious. The Maha Kumbh Mela, recognized as the world's largest religious gathering, commenced on 13th January and the first Amrit Snan took place on Makar Sankranti, 14th January. Among the 13 Akharas, each Akhara has been notified of its designated time and sequence. The Mahanirvani Panchayati Akhara and Shambhu Panchayti Atal Akhara will be the first Akhara to take the holy dip at the Triveni Sangam this morning. The Uttar Pradesh government has implemented a robust seven-tier security plan and the Mela area of Mahakumbh has been designated as no vehicle and no VIP zone. A dedicated team comprising state and central police, traffic police, and specialized doctors have been deployed round the clock to assist devotees in case of emergencies.

**<><>DIPENDRA/AMAN/0429**

**SHUKLA MP-I 29.01.2025**

**REV. SARASWATI MAHOTSAV**

International Saraswati Mahotsav will begin today at Pehowa Saraswati Tirth in Kurukshetra district of Haryana. Chief Minister Nayab Singh Saini will inaugurate the festival. During this 7-day festival, main cultural programs will be held till February 2 and Saras Mela will also be organized at the pilgrimage site till February 4. **Haryana Saraswati Heritage Development Board Vice President,** Dhuman Singh said that this year, the Board will organize programs at all the historical pilgrimages on the route of Saraswati river from Adi Badri to Run of Kutch.

**S/B -- DHUMAN SINGH**

CB/ASHWANI KUMAR SHARMA/CHANDIGARH/ MAIL/0426

**SHUKLA MP-I 29.01.2025**

**ALL PARTY MEETING**

Ahead of the Budget Session of the Parliament, the Government has called an all-party meeting tomorrow. The Budget session of Parliament will begin on Friday. On Saturday, Finance Minister Nirmala Sitharaman will present the Union Budget 2025-**26** in the Parliament.
**CB/ANUPAM/0424**

**SHUKLA MP-I 29.01.2025**
**SIKKIM - ORGANIC FISHING**

In Sikkim, Soreng district has started producing organic fish which by becoming the country's first organic fisheries cluster. Union Animal Husbandry and Fisheries minister Rajiv Ranjan Singh launched this initiative recently. Organic fisheries cluster focuses on ecologically healthy fish farming system avoiding the use of harmful chemicals, antibiotics and pesticides.Talking to Akashvani Correspondent, District Collector of Soreng Dhiraj Subedi said that one village of the district has been adopted for organic fishing initially on pilot basis. He said that, this initiative would help to boost the income of the farmers and also to provide chemical and pesticide free organic fish. The District Collector further stated that to achieve success in this process, district administration along with other stakeholders is planning to dig more ponds and emphasise on adequate water harvesting system. In later stage, organic fish farming would be implemented in all the six blocks of Soreng district. Now district administration has laid stress on training as the entire process of fish cultivation must be in organic forms and for this awareness is required. Our Correspondent reports that the Sikkim government has already adopted organic farming in the state, which helped in building a strong reputation for sustainable and eco-friendly agricultural practices. More from our correspondent.
**(V/C-MANAS PRATIM SARMA)**

***District Collector of Soreng Dhiraj Subedi said, one village of the district has been adopted for organic fishing initially on pilot basis. He said that, this initiative would help to boost the income of the farmers and also to provide chemical and pesticide free organic fish. The District Collector further stated that to achieve success in this process, district***

***administration along with other stakeholders is planning to dig more ponds and emphasise on adequate water harvesting system. In later stage, organic fish farming would be implemented in all the six blocks of Soreng district. Now district administration has laid stress on training as the entire process of fish cultivation must be in organic forms and for this awareness is required. The Sikkim government has already adopted organic farming in the state, which helped in building a strong reputation for sustainable and eco-friendly agricultural practices. With Mainak, Manas Pratim Sarma, Akashvani News, Gangtok.***

**CB/MANAS/GANGTOK/MAIL/0400**

**GAURAV EP-I 28.01.2025**

**EVE IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast Dense fog conditions during night and early morning hours of Uttarakhand, Punjab, Haryana, Chandigarh, Sub Himalayan West Bengal and Sikkim tomorrow. Similar conditions are also predicted in Isolated pockets of Uttar Pradesh, Gangetic West Bengal, Coastal Odisha and Bihar during the next 2-3 days. According to IMD, light to moderate rainfall accompanied with thunder storm is expected over Arunachal Pradesh, Assam and Meghalaya for the next two days. IMD also predicted rise in temperature by 2-4 degree Celsius over Northwest, Central and East India during the next four days.

**<><><>SUMIT/2027 HRS**

**SHUKLA:ANJALI MP-II 29.01.2025**

**CRICKET- IND vs ENG**

In Men's cricket, England defeated India by 26 runs in the third T20 International match at Niranjan Shah Stadium in Rajkot, Gujarat, last evening. Chasing a target of 172 runs set by England, India managed to score only 145 for the loss of 9 wickets in their stipulated

20 overs.

Earlier, after being put in to bat, England posted a total of 171 for 9 in 20 overs. The visitors started strong with Ben Duckett's explosive 51 off 28 balls, while Liam Livingstone's late fireworks inning of of 43 off 24 balls helped England finish strong in the must-win match. For India, Varun Chakravarthy was the standout bowler, claiming an impressive five-wicket haul.

In response, India's chase was anchored by Hardik Pandya, who scored 40 off 35 balls, but his lone effort was not enough to take the hosts over the line. Jamie Overton was the pick of England's bowlers, taking three crucial wickets.

Despite this loss, the Suryakumar Yadav-led Indian side still leads the five-match series 2-1. The fourth match of the series will take place at the Maharashtra Cricket Association Stadium in Pune on Friday.

**MANIK/CB/NET/0431**